# కోహిర్ సమీపంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి



- ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్.. రూ.9,600 నగదు స్వాధీనం

**కోహిర్, అక్టోబరు 4 (వుదయం ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల పరిధిలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు. ఎస్ఐ నరేష్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరాలపై నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో కోహిర్ గ్రామ సమీపంలోని పట్లూర్ బేస్ వద్ద చింత చెట్టు కింద కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది.
పక్కా సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని ఆకస్మికంగా దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద తనిఖీలు నిర్వహించగా రూ.9,600 నగదు లభించడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పేకాటకు ఉపయోగించిన కార్డులను కూడా సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

**కేసు నమోదు.. నిఘా ముమ్మరం**

పట్టుబడిన ఐదుగురిపై కోహిర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిఘాను మరింత ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో పేకాట వంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ఉంటే స్థానికులు పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని కోహిర్.ఎస్ ఐ. నరేష్. పేర్కొన్నారు.

# శని క్షేత్రంగా మారిన చారిత్రక గ్రామం

**నాగర్ కర్నూల్**

జిల్లాలోని బిజినపల్లి మండలం లోని నందివడ్డెమాన్ సుమారు 2 వేల ఏళ్ల చరిత్రకు ఆనవాళ్లుగా నిలుస్తోంది. ఒకప్పుడు వర్ధమానపురంగా ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతం కాకతీయ సామంతుల పాలనకు నేటికీ సాక్ష్యంగా ఆలయాలు, కోటగోడలు, శాసనాలతో అలరారుతోంది. వర్ధమానపురాన్ని రాజధానిగా చేసుకుని కాకతీయ సామంతులు పాలన సాగించినట్లు చారిత్రక కథనాలు చెబుతున్నాయి.

**వర్ధమానపురం నుంచి నందివడ్డెమాన్‌గా..**

జైన తీర్థంకరుడు వర్ధమాన మహావీరుడి పేరుతో ఈ ప్రాంతానికి వర్ధమానపురం అనే పేరు వచ్చింది. గ్రామం వెలుపల నంది విగ్రహం ఉండటంతో నందివర్ధమానపురంగా పిలవబడి, కాలక్రమంలో నందివడ్డెమాన్‌గా రూపాంతరం చెందింది.

**అడుగడుగునా ఆలయాలే..**

గ్రామం చుట్టూ పురాతన ఆలయాలు కనిపిస్తాయి. కాళీమాత, శివగౌరమ్మ, త్రిమూర్తులు, వీరభద్రస్వామి ఆలయాలు, నందీశ్వరుడు, శనేశ్వరుడు, చెన్నకేశవ స్వామి ఆలయాలతో ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడుతుంది.

**ప్రత్యేక ఆకర్షణగా శనేశ్వరాలయం**

ఇక్కడి జేష్ఠాదేవి సమేత శనేశ్వరస్వామి ఆలయం ప్రత్యేక ఆకర్షణ. 2000 ఏప్రిల్ 17న ఏడున్నర లక్షల శని మంత్రాల జపంతో శనేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన జరిగింది. కాకిపై కొలువుదీరిన శనేశ్వరస్వామి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది.

**శని త్రయోదశికి పోటెత్తే భక్తజనం**

ప్రతి శనివారం ప్రత్యేక పూజలు జరుగుతాయి. శని త్రయోదశి రోజున వేలాదిగా భక్తులు తరలివస్తారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తుంటారు. ఏలినాటి శని, అర్ధాష్టమ శని, అష్టమ శని తొలగుతాయని భక్తుల విశ్వాసం.

**నల్ల వస్త్రాలతో ప్రత్యేక పూజలు**

భక్తులు నల్ల వస్త్రాలు ధరించి స్వామి వారికి పూజలు చేస్తారు. జిల్లేడు, జమ్మి ఆకులతో, నువ్వుల నూనెతో స్వామి వారికి అభిషేకం చేస్తారు. స్వామివారి చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి అనంతరం నంది, శివలింగాన్ని దర్శించుకోవడం ఆచారంగా వస్తోంది.

**మహిళలకూ పూజల అవకాశం**

జేష్ఠాదేవి సమేతంగా శనేశ్వరస్వామి కొలువుదీరడంతో మహిళలు కూడా పూజలు చేయవచ్చని ఆలయ వర్గాలు తెలిపాయి. దీంతో కుటుంబ సమేతంగా భక్తులు ఆలయానికి వస్తున్నారు.

**విగ్రహాల కోసం న్యాయపోరాటం**

నందివడ్డెమాన్‌లో వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉన్నట్లు భావించే నంది, వీరభద్రస్వామి విగ్రహాలను 1976లో పిల్లలమర్రికి తరలించే ప్రయత్నం జరిగింది. గ్రామ పెద్దలు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో తరలింపు నిలిచిపోయింది. 1999 జనవరి 26న విగ్రహాల పునఃప్రతిష్ఠ జరిగింది.

**కలలో వచ్చిన సూచనతో శనేశ్వరుడి ప్రతిష్ఠ**

11 రోజుల పాటు రుద్రయాగం నిర్వహించిన సమయంలో పక్షి రూపంలో కనిపించిన చెట్టు వేరు ఘటన జరిగిందని స్థానికులు చెబుతారు. పూర్ణాహుతి అనంతరం శనేశ్వర విగ్రహ ప్రతిష్ఠకు సూచన వచ్చిందని అర్చకులు తెలపడంతో అనంతరం విగ్రహ ప్రతిష్ఠకు శ్రీకారం చుట్టారు.

**గోన గన్నారెడ్డి ప్రాంతమిదే..**

ఈ ప్రాంతానికి కాకతీయ సామంతరాజు గోన గన్నారెడ్డితో అనుబంధం ఉంది. గోన బుద్ధారెడ్డి తర్వాత వర్ధమానపురం రాజ్య పగ్గాలు గోన గన్నారెడ్డి చేపట్టినట్లు చారిత్రక కథనాలు ఉన్నాయి. రుద్రమదేవికి అండగా నిలిచిన కాకతీయ సామంతుడిగా గోన గన్నారెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉంది.

**ఇలా చేరుకోవచ్చు**

బిజినేపల్లి మండల కేంద్రానికి చేరుకుని అక్కడి నుంచి వడ్డెమాన్‌కు ప్రయాణించాలి. బిజినేపల్లివడ్డెమాన్ మార్గంలోని కమాన్ నుంచి సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ఆలయం ఉంటుంది. హైదరాబాద్ నుంచి సుమారు 122 కి.మీ., మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం నుంచి సుమారు 40 కి.మీ. దూరంలో ఈ శనేశ్వరాలయం ఉంది.





# ఆరు ఏళ్ల అహన్యకు దక్కని సకాల వైద్యం



- కన్నీరుమున్నీరైన తండ్రి
- కొడంగల్ జిల్లా ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణపై తీవ్ర విమర్శలు.. 'సరైన సమయంలో వైద్యం అందించి ఉంటే నా కూతురు బతికేది'

**తాండూర్ అక్టోబర్ 4 (వుదయం ప్రతినిధి)**

జిల్లా ఆసుపత్రిగా పేరు మార్చినా వైద్య సేవల పరిస్థితిలో మాత్రం మార్పు కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత రెండు రోజుల క్రితం బాలింత, శిశువు మృతి ఘటన మరువకముందే.. తాజాగా ఆరు సంవత్సరాల చిన్నారి అహన్య మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది.శనివారం కొడంగల్ జిల్లా ఆసుపత్రిలో చిన్నారి అహన్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. చిన్నారి ఆరోగ్యం బాగానే ఉందని చెప్పిన వైద్యులు.. అనంతరం హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సకాలంలో వైద్య సేవలు అందించి ఉంటే తమ కుమార్తె ప్రాణాలు దక్కేవని చిన్నారి తండ్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే జిల్లా ఆసుపత్రి.. ఇక్కడ సరైన వైద్యం అందడం లేదు. సాధారణ చికిత్సలకు కూడా వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. నా చిన్నారికి సకాలంలో వైద్యం అందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు" అంటూ తండ్రి కన్నీటి పర్యంతమయ్యారు.వైద్య విధాన పరిషత్ రికార్డుల్లో తాండూరు స్థానంలో కొడంగల్ పేరు దర్శనమిస్తున్నా.. జిల్లా ఆసుపత్రికి అవసరమైన స్థాయిలో వైద్యులు, వైద్య సిబ్బంది, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వరుస ఘటనల నేపథ్యంలో ఆసుపత్రి నిర్వహణ, వైద్యుల పర్యవేక్షణపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.బాలింత-శిశువు మృతి ఘటన మరువకముందే మరో చిన్నారి మృతి చెందడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి కొడంగల్ జిల్లా ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలను పూర్తిస్థాయిలో మెరుగుపరచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం

- కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ

**నారాయణపేట అక్టోబర్ 4(వుదయం ప్రతినిధి)**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అపహాశ్యాం చేస్తోందని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ టికెట్ పై గెలిచిన ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పుకుని ఎంపిగా పోటీ చేస్తే అది పార్టీ ఫిరాయింపు కాదని స్పీకర్ సమర్థించడం దానికి హైకోర్టు చెంపపెట్టు లాంటి తీర్పు ఇచ్చిన కాంగ్రె స్ నాయకులకు బుద్ధి రాలే దని విమర్శించారు.రాష్ట్రంలో ఏకంగా 10 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిందన్నారు.ఎన్నికలు అయ్యాక ఓటర్ల జాబితా ప్రక్షాళన చేయాలనీ కాంగ్రెస్ డిమాం డ్ చేస్తోందని అంటే రోగి చనిపోయాక ఆపరేషన్ చేయాలన్న చందంగా ఉందని విమర్శించారు.

# శ్రీ గురు పీఠంలో దత్తాత్రేయునికి ప్రత్యేక పూజలు

**విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి కుటుంబ సభ్యులు......**

**వుదయం న్యూస్ శివ్వంపేట అక్టోబర్ 03....**



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భారతదేశంలోనే ఎక్కడలేని విధంగా అత్యద్భుతంగా నిర్మితమైన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి శిరిడి సాయిబాబా దేవతామూర్తుల ఆలయాల్లో కొలువుదీరిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కి. నేడు శ్రీమతి జస్టిస్ ఆర్. సుభాష్ రెడ్డి విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి సతీమణి ఆర్.రజిత వారి కుటుంబ సభ్యులు సిబ్బందితో కలిసి దత్తాత్రేయ మహాస్వామికి నేడు భాద్రపద మాసం సప్తమి విశిష్టమైన రోజు. ఈ రోజున త్రిమూర్తుల స్వరూపుడైన శ్రీ దత్తాత్రేయ మహా స్వామికి శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన అర్చకులు శాస్త్రుల నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకం అర్చన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈరోజున త్రిమూర్తుల స్వరూపుడైన శ్రీ దత్తాత్రేయ స్వామిని ఆరాధించడం వల్ల మానసిక ప్రశాంతత జ్ఞాన వృద్ధి మరియు సకల గ్రహదోష నివారణ కలుగుతాయి. ఈ పవిత్రమైన రోజున దత్తాత్రేయుని దర్శించుకోవడం మా పూర్వజన్మ సుకృతమని అన్నారు. భద్రత మాసం సప్తమి సూర్య భగవాన్ కి కూడా ఎంతో ప్రీతికరమైన రోజు సూర్య సప్తమి. అందువల్ల ఈరోజు ఉదయం దత్తాత్రేయ పూజతో పాటు సూర్య నమస్కారాలు చేయడం సూర్యునికి అర్ఘ్యం ఇవ్వడం వల్ల ఆరోగ్యం మెరుగుపడి తేజస్సు పెరుగుతుంది. ఈ రోజున సాత్విక ఆహారం ఉల్లి వెల్లుల్లి లేనిది తీసుకోవడం మంచిదని వారు తెలిపారు. అనంతరం షిరిడి సాయిబాబా ఆలయంలో సాయిబాబాను దర్శించుకుని ఈ ప్రాంతంలో ఇంత మహత్తరమైన శ్రీ గురు పీఠం ద్వారా ప్రజలకు దర్శన భాగ్యం త్రిమూర్తులు అవుతారుడైన దత్తాత్రేయుడు శిరిడి సాయిబాబా దేవతామూర్తులతో పాటు పంచవటి సాక్షాత్తు బ్రహ్మదేవుడే నాటినటువంటి వృక్షాలు ఇక్కడ ఏర్పాటు చేయడం చాలా అద్భుతమని ఇంతటి అద్భుతాన్ని భారత దేశంలోనే ఎక్కడ చూడలేమని ఇక్కడ ఇంతటి భాగ్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చేసిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ వ్యవస్థాపకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగౌని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులకు కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ ప్రాంత వాసులు చాలా అదృష్టవంతులని ఈ మహత్తరమైన మందిరం ఈ ప్రాంతంలో ఉండడం పూర్వజన్మ సుకృతమేనని వారు తెలిపారు. ఈ గురు పీఠంలో కొలువుతీరిన దేవత మూర్తుల దర్శించుకోవడం వల్ల మనసు ఎంతో ప్రశాంతంగా ఉందని వారు వివరించారు . ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలను చూసి చేసిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యపై గుండ్లపల్లి రైతుల నిరసన



**నిరంతర విద్యుత్ ఇవ్వాలని డిమాండ్....**

**వుదయం న్యూస్ శివ్వంపేట, అక్టోబర్ 4 ....**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని గుండ్లపల్లి గ్రామ సబ్‌స్టేషన్ వద్ద రైతులు విద్యుత్ సమస్యపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వరి పంటలు చివరి దశలో ఉన్న సమయంలో విద్యుత్ సరఫరా తరచూ ట్రిప్ అవుతుండటంతో మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి రోజుకు 9 నుంచి 12 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా సమస్యను ఏఈ, ఏఈడీల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యుత్ సమస్య కారణంగా పంటలకు నష్టం జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని, సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసనలో రైతులు నర్సింహా యాదవ్, మల్లారెడ్డి, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్, సత్యనారాయణ, స్వామి, కృష్ణారెడ్డి, పోచా గౌడ్ తదితరులు ఉన్నారు.

# కరెంటు లేక ఎండుతున్నా పంటలు



**కన్నీరు పెడుతున్న రైతన్న..... రైతన్న కష్టం వర్ణనాతీతం......**

**వుదయం న్యూస్ శివ్వంపేట అక్టోబర్ 04...**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని రైతులను వెంటాడుతున్న కరెంటు సమస్య పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్న కష్టం ఎవరు పట్టించుకోరని రైతు కష్టమనేది ఎప్పటికీ తీరని మాటల్లో చెప్పలేనిదని ఒక అనంతమైన వేదన అని దేశానికి అన్నం పెట్టేందుకు అక్షరాల క్షమిస్తున్న అన్నదాత పడుతున్నా ఇబ్బందులు వర్ణనాకితం. సరైన సమయంలో వర్షాలు పడక ఎల్ నీనో లాంటి వాతావరణ పరిస్థితుల వల్ల వర్షాలు పడక. కరెంటు సరిగా లేక పంటలు ఎండిపోతుంటే కన్నీరు పెట్టుకుంటూ తెచ్చిన అప్పులు గుట్టలుగా మారుతున్నాయని. విత్తనాలు ఎరువులు పురుగుల మందులు ట్రాక్టర్ కిరాయిలు డిజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడం. సొంత భూమి లేక కవులు తీసుకుని సాగు చేస్తున్న రైతులు నష్టం వస్తే ఏ ప్రభుత్వం సాయం అందగా మరింతగా కృంగిపోవడం. ఎండనక వానరక రేయిం బావాలు కష్టపడి దేశాన్ని పోషిస్తున్న రైతుకు తగిన గుర్తింపు ఆసరా దక్కడం లేదు. ఇదేనా జై జై వాన్ జై కిసాన్ నాయకులు ఒకరినొకరు తిట్టుకోవడమే గాని రైతుకు ఏమి కావాలో మాత్రం ఆలోచించరా . వర్షాలు సరిగా లేక పంట పొలాలకు కరెంటు సరిపోక ఎండిపోతుంటే ఒకరిపై ఒకరు విమర్శించుకోవడం తప్ప రైతుకు చేసిన మేలు ఎంతనో ఒకసారి ఆలోచించుకోవాలి. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం ఎన్నడకి బాగుపడదు. రైతు ఉసురుదలిగి కాలగర్భంలో కలిసిపోక తప్పదు. అంతకు అంత అనుభవిస్తారు. నోటి కాడికి ఐదేళ్లు మనకు నోటి కాడికి పోవాలంటే రైతు ఎంత కష్టమొందో దాని వెనుక ఒక్కసారి ఆలోచించుకోవాలి మీ గుండెల మీద చెయ్యి వేసుకొని ఆలోచించండి. రైతుకు ఇది చేస్తాం అది చేస్తాం అనుడేగాని ఏది చేసింది ఏమీ లేదు అంతా శూన్యమేనని వారు తెలిపారు. ఇప్పటికైనా రైతుల కష్టాలు తెలిసి నాణ్యమైన కరెంటు పోతలేని కరెంటు ఇవ్వాలని రైతులు తెలిపారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ముత్తారం అక్టోబర్ 04 (వుందయం ప్రతినిధి):**



పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తన్నీరు రాజేశం తల్లి తన్నీరు పొసక్క ఇటీవల మృతి చెందగా,వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు అల్లం కుమారస్వామి,గ్రామ శాఖ అధ్యక్షుడు పర్శ ఓదెలు,ఏఎంసీ డైరెక్టర్ జాగరి సమ్మయ్య కలిసి బాధిత కుటుంబాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా పొసక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ,ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు అల్లం శేఖర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్శ సాయిలు,పన్నాల సురేష్,పెద్ది రాజసమ్మయ్యతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక..



- లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ముస్లిం దంపతులు

**ధర్మపురి అక్టోబర్ 4 (వుదయం ప్రతినిధి)**

ఖమ్మం జిల్లా కూసుమంచి గ్రామానికి చెందిన ఎస్.కె. మల్సూర్, హలీమ ముస్లిం దంపతులు మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు. వారు ఆదివారం స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని, స్వామివారికి భక్తిశ్రద్ధలతో తులసి అర్చన జరిపించారు.
అనంతరం రానున్న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చేపట్టాల్సిన ప్రత్యేక పూజల గురించి ఆలయ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా తాము మొక్కుకున్న మొక్కులను చెల్లించుకుని, స్వామివారి కృపతో తమ కుటుంబానికి అభయం లభించిందని తెలిపారు. అన్ని మతాలూ మానవత్వాన్నే బోధిస్తాయనే సత్యానికి ఈ దంపతుల భక్తి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం.. డీజిల్ పోసి తగలబెట్టిన ప్రియుడు!

**వికారాబాదు జిల్లా:**



అదృశ్యమైన మహిళ విగతజీవిగా కనిపించింది. ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె హత్యకు గురైంది. ప్రియుడి మోజులో పడి తిరిగిరానిలోకాలకు చేరింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామానికి చెందిన అమృతమ్మ(34) కు కుల్కచర్లకు చెందిన గంధం భీమయ్యతో వివాహం జరిగింది. రెండేళ్ల క్రితం భర్త చనిపోవడంతో ఇద్దరు పిల్లలతో కలిసి చెల్లాపూర్‌లోని పుట్టింట్లో ఉంటోంది. అప్పుడప్పుడూ కుల్కచర్లలోని అత్తవారింటికి వచ్చి వెళ్తోంది. ఈక్రమంలో అదేగ్రామానికి చెందిన మంగలి ఆనంద్(28)తో పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది.

**ఇల్లు చూసి వస్తానని..**

కుల్కచర్లలోని ఇల్లును చూసి వస్తానని చెప్పిన అమృతమ్మ గత నెల 18న చెల్లాపూర్ నుంచి బయల్దేరింది. మూడు రోజులు గడిచినా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తెలిసిన వారిని వాకబు చేసినా ఫలితం కనిపంచలేదు. దీంతో 29న కుల్కచర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్ఐ రమేష్ కేసును దర్యాప్తు ప్రారంభించారు. ఆమెతో సన్నిహితంగా ఉంటున్న పలువురిని అదుపులోకి తీసుకుని విచారించగా అమృతమ్మతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న మంగలి ఆనంద్ ఆమెను హత్యచేసినట్లుగా గుర్తించారు.

**ఆభరణాలు అడగడంతోనే..**

ఆనంద్‌తో సన్నిహితంగా ఉంటున్న అమృత అతని అవసరాల నిమిత్తం బంగారు, వెండి ఆభరణాలను ఇచ్చింది. వీటిని తనఖా పెట్టిన ఆనంద్ రూ.2 లక్షలు తీసుకుని వాడుకున్నాడు. తన నగలు ఇవ్వాలని పదేపదే అడుగుతుండటంతో అమృతమ్మను చంపాలని నిర్ణయించుకున్నాడు. సెపెటెంబర్ 18న కొత్తపల్లిలో ఆమెను కారు ఎక్కించుకున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా గండేడ్ మండలం వెన్నాచెడ్ చెరువు కట్ట వద్దకు తీసుకెళ్లి చీరకొంగును మెడకు బిగించి హత్యచేశాడు.
చనిపోయిందని నిర్ధారించుకున్న అనంతరం ముందస్తు పథకం ప్రకారం తెచ్చుకున్న డీజిల్ పోసి నిప్పంటించాడు. మృతదేహం కాలకపోవడం, అప్పటికే ఎక్కువ సమయం కావడంతో ఆందోళనకు గురై బాడీని మూట కట్టి కారులో పెట్టుకుని తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కృష్ణ జిల్లా తుంగభద్ర నదీ పరీవాహక అటవీ ప్రాంతంలో పడేశాడు. విచారణ అనంతరం మృతదేహం మూటను పోలీసులు గుర్తించారు. శవపంచనామా నిర్వహించారు. అదృశ్యం కేసును హత్యకేసుగా మార్చి తదుపరి విచారణ చేపట్టనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎంపీ అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్టోబర్ 4 (వుదయం ప్రతినిధి)**



ఫాం7ను అడ్డుపెట్టుకొని ముస్లిం ఓట్లను తొలగించే యత్నం చేస్తున్నారన్నారు. ముషీరాబాద్, గోషామహల్ ప్రాంతాలలో పెద్దఎత్తున ముస్లిం ఓట్లను తొలిగించే ప్రయత్నం జరుగుతుందని ఓట్లు తొలగిస్తే ఎట్టిపరిస్థితుల్లో చూస్తూ ఊరుకోం అని హైదరాబాద్ ఎంపీ హెచ్చరించారు. కాగా రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ అభ్యంతరాలను స్వీకరించే గడువు గత షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 16నే ముగియాల్సి ఉండగా దానిని ఈ నెల (అక్టోబరు 7) వరకు పొడిగించారు. తుది జాబితాను గత షెడ్యూల్ ప్రకారం.. అక్టోబరు 19న ప్రకటించాల్సి ఉండగా, రివైజ్డ్ షెడ్యూల్ ప్రకారం ఇప్పుడు నవంబరు 9న ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి.

# మృత్యువుతో పోరాడి ఓడిన అనూష



మంచిర్యాల జిల్లా నస్పూర్ గేట్ వద్ద గతనెల 28న జరిగిన రోడ్డు ప్రమాదంలో మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన చింతకుంట్ల లక్ష్మి, వెంకటాపూర్‌కు చెందిన అగ్గు సౌందర్య, తొగరి సుమలత, కాసిపేట మండలం ధర్మరావుపేటకు చెందిన సోనీ మృతి చెందారు. తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లిన వెంకటాపూర్‌కు చెందిన దివ్యవాణి 29న మృతి చెందగా సల్లూరి అనూష (20) శనివారం మృతిచెందింది. దీంతో ప్రమాదంలో మృతుల సంఖ్య ఆరు చేరుకుంది. తీవ్రంగా గాయపడిన నారుమళ్ల లక్ష్మి వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతుండగా, ఆటోడ్రైవర్ ప్రశాంత్ శనివారం కరీంనగర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు.

**పనికెళ్లిన మూడు రోజులకే ప్రమాదం**

వెంకటాపూర్‌కు చెందిన మల్లేశ్-ప్రమీల దంపతులకు మణిరాజ్, అనూష ఉన్నారు. తండ్రి, కుమారుడు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటున్నారు. వాళ్లకు చేదోడువాదోడుగా అనూష మంచిర్యాలలో నూతనంగా ఓ షాపింగ్ మాల్ ఏర్పాటు చేస్తున్నారని తెలుసుకుని మూ దురోజుల క్రితం నుంచి పనికి వెళ్తుంది. 28న పనికి వెళ్లేక్రమంలో ప్రమాదం జరుగగా మృత్యువుతో పోరాడి మృతిచెందింది. ఒకే గ్రామంలో నలుగురిమృతితో విషాదం అలుముకుంది.

**పోరాడి ఓడిన అనూష**

ప్రమాదంలో గాయపడిన అనూషను వైద్యులు మె రుగైన వైద్యం కో సం కరీంనగర్‌లో ని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించా రు. కోమాలోకి వె ళ్లడం, మెదడులో బ్లడ్‌క్లాట్ కావడం, ఊపిరితిత్తుల్లోకి నీరు, బ్లడ్ చేరి శరీరమంతా ఇన్‌ఫెక్షన్ అయిందని రిపోర్ట్‌లో గుర్తించారు. స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.



# సూరమ్మ ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తి చేస్తారు

- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమాధానం చెప్పాలి
- భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపల్లి గోపాల్ రెడ్డి

**కోరుట్ల అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**



సూరమ్మ ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తి చెప్పాలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమాధానం చెప్పాలని భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపెల్లి గోపాల్ రెడ్డి కోరారు రైతుల కోరిక మేరకు కలిగోట సూరమ్మ ప్రాజెక్టును ఆదివారం సందర్శిం చారు ప్రాజెక్టులోని నీరును తీసివేయడానికి ప్రయత్నం చేశారని తెలిసి ఆదివారం ప్రాజెక్టును సందర్శించడం జరిగిందని గత రెండున్నర సంవత్సరాలుగా పని మొదలైన ఇప్పటివరకు 30 నుంచి 40 శాతం కూడా పనులు పూర్తి కాలేదని గతంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 18 నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు కుడి ఎడమ కాల ద్వారా సాగునీరు అందిస్తామని ప్రగల్బాలు పలికి ఇప్పటివరకు ప్రాజెక్టు పని పూర్తి కాకపోగా కాంట్రాక్టర్లు నాణ్యమైన పని చేయక అధ్వాన్న పరిస్థితి ఉందన్నారు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను సూటిగా ప్రశ్నిస్తున్నాం.. కుడి ఎడమ కాలువకు భూములు కోల్పోయిన రైతులకు ఎంత నష్టప రిహారం అందించినారు.

రైతులను మభ్యపెట్టి భయపెట్టి 9 10 లక్షలు ఎకరానికి ఏ విధంగా సరిపోతాయి మీకు దమ్ముంటే నష్టపోయిన భూమికి బదులు భూమి ఇవ్వాలని లేకపోతే అదే డబ్బులతో వారికి ఆ భూమిని కొనివ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు రైతులకు ఎకరాకు 40 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ప్రాజెక్టు పని ఎప్ప టిలోగా పూర్తి చేస్తారు సరైన తేదీని ప్రకటిం చాలని ఉన్న నీరుతో కింద పంట పొలాలు అక్కడికి గ్రామ రైతులకు గ్రామ ప్రజలకు సాగు తాగునీరు కొరకు ఉపయోగపడుతుం దని ఇప్పటికే ఎల్ నీ నో పరిస్థితులతో వర్షాలు పడక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి నీరును తరలించకుండా తొందరగా పనులు పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి కోడిపెల్లి గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు ఈ ప్రాజెక్టు సందర్శనలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ బిజెపి నాయకులు కాసోజి ప్రతాప్ నారాయణ గౌడ్ ఆర్య శివకుమార్ రాసింగు వినయ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు సేవలు మరువలేనివి



**తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**మెట్ పల్లి అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**

మెట్ పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సిం గరావు స్వగృహం జువ్వాడి భవన్ లో మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 99వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైసోద్దీన్ మున్సిపల్ కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి రత్నాకర్ రావు 99వ జయంతి వేడుకలు



**కోరుట్ల అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో మాజీ మంత్రి దేవాదాయ ధర్మాదాయ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 99 వ జయంతి వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన సేవలు మరువలేనివని అనునిత్యం ప్రజల కోసం పార్టీ కోసం తపించిన గొప్ప వ్యక్తి రత్నాకర్ రావు అని కొని యాడారు ఈ కార్యక్రమంలో నాయకులు సరికెళ్ల నరేష్ గ్రామ ప్రముఖులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ రిపోర్టర్ తొర్రికొండ రమేష్ దినకర్మలో టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్ డా.చిరుమిల్ల రాకేష్



**పెద్దపల్లి, అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన టీవీ9 రిపోర్టర్ తొర్రికొండ రమేష్ గారి దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ గారు. ఈ కార్య క్రమంలో

మాజీ జెడ్పిటిసి గంట రాములు, సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి సూర శ్యామ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, సీనియర్ నాయకులు తాళ్లపల్లె మనోజ్ గౌడ్, మేడుదుల రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# దేవాలయ పునర్నిర్మాణానికి విశేష కృషి



**మైలారపు లింబాద్రి మైలారపు రాంబాబుకు వాసవి గోల్డ్ స్కిల్ సభ్యుల సన్మానం**

**మెట్ పల్లి అక్టోబర్ 04 (వుదయం విలేకరి)**

మెట్ పల్లి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్ర మానికి విశేష కృషి చేస్తూ అనతికాలంలోనే పెద్ద ఎత్తున స్వచ్ఛంద విరాళాలు సమకూరేలా చొరవ చూపిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి దేవాలయ అధ్యక్షులు మైలారపు రాంబాబు ను వాసవి గోల్డ్ స్కిల్ సభ్యులు సన్మానించారు దేవాలయ పునర్నిర్మాణానికి విరాళాల సేకరణలో చొరవ చూపడంతో పాటు భక్తులు దాతలను ప్రోత్సహించినం దుకు వారిని అభినందించారు దేవాలయ అభి వృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు ఈకా ర్యక్రమంలో వాసవి గోల్డ్ స్కిల్ సభ్యులు కోట గంగాజీవన్ చాద చందు కట్కం రాకేష్ మహాజన్ వెంకటేశ్వర్లు యాంసాని గణేష్ మహాజన్ శివకుమార్ ముత్యపు రమేష్ మామిడి శ్రీనివాస్ పంపొట్టి అమర్నాథ్ దొమ్మటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల సమస్యలపై ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఆరా

**మౌలిక వసతులు మెరుగుపరచాలని డిమాండ్**

**పెద్దపల్లి, అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**

రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని గౌరవ శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ),బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీ మల్క కొమరయ్య పేర్కొన్నారు. ఆదివారం పెద్దపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశా లను ఆయన సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితు లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, పాఠ్యపుస్తకాలు, భోజన నాణ్యత, తాగునీటి సదుపాయం, వసతి గదులు, పారిశుధ్య నిర్వహణ మరియు ఇతర మౌలిక వసతులపై ప్రిన్సిపాల్, ఉపాధ్యాయు లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ కనీస బాధ్యత అని, గురు కులాల బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకు లాల్లో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబరిచేలా పరిశుభ్రమైన వాతావ రణం, మెరుగైన విద్యా వాతావరణం కల్పించా ల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం రాజకీయాలకు అతీతంగా పోరాడుతా మని, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి, తగిన నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. అలాగే విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా కరీంనగర్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికలు

**ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**కరీంనగర్**

**అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి):**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ రాజరా జేశ్వర డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు అత్యంత ఉత్సాహంగా, ప్రశాంత వాతావరణంలో జరిగాయి.ఈ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ శాసనసభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రి గంగుల కమలాకర్ పోలింగ్ కేంద్రానికి స్వయంగా విచ్చేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సమాజంలో రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లే నూతన పాలక వర్గ ఎంపిక కోసం జరుగుతున్న ఈ ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఈ పోలింగ్ ప్రక్రియలో జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు, రెడ్‌క్రాస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును చాటుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

# వృద్ధుల హక్కుల పరిరక్షణకు కృషి



**సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

**మెట్ పల్లి అక్టోబర్ 04 (వుదయం విలేకరి)**

జిల్లాలో సీనియర్ సిటిజన్స్ హక్కుల పరి రక్షణకు సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నామని జగిత్యాల జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు ఆదివారం మెట్ పల్లి డివిజన్ కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి ఆవరణలో సీనియర్ సిటిజన్స్ డివిజన్ అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి అధ్యక్షతన అంతర్జాతీయ వయోవృద్ధుల పక్షో త్సవాల సందర్భంగా డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని హరి అశోక్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మెట్ పల్లి ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండలాలకు చెందిన 36 మంది సీనియర్ సిటిజన్లను సన్మానించారు అనంత రం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ నిరాధ రణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రుల కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచిన తమ అసోసియేషన్ కు రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవా అవార్డును అక్టోబర్ 1 న హైదరా బాద్ రవీంద్ర భారతిలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పొన్నం ప్రభాకర్ ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నామన్నారు

వృద్ధుల సంరక్షణ చట్టాలపై అవ గాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి హన్మంత్ రెడ్డి మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి కార్యదర్శి సౌడాల కమలాకర్ కోశాధికారి మద్దెనపల్లి స్వామీ కుందేళ్ల మురళి మెట్ పల్లి ఇబ్రహీంపట్నం మండలం అధ్యక్షులు వి సుగు ణాకర్ రావు.మల్లాపూర్ మండలం అధ్యక్షులు మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**ముత్తారం అక్టోబర్ 04(వుదయం ప్రతినిధి):**

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని శుక్రవారంపేట గ్రామంలో అబ్దుల్ రషీద్ కుమార్తె వివాహ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడు కలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివాహం అనేది రెండు కుటుంబాలను కలిపే పవిత్ర బంధమని పేర్కొన్నారు.

వధూవరులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో లక్కారం సర్పంచ్ మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, గ్రామశాఖ అధ్యక్షుడు జంగపెల్లి రమేష్ తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యక ర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలకు బదులు.. చిన్నారి వైద్యానికి సాయం



**రూ.25 వేల ఆర్థిక సహాయం అందించిన డా. నరేష్ కుటుంబం**

**మంథని, అక్టోబర్ 4: వుదయం ప్రతినిధి**

పుట్టినరోజు వేడుకలను ఆర్భాటంగా నిర్వహించకుండా.. ఆపదలో ఉన్న చిన్నారికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు మంథనికి చెందిన ప్రముఖ శిశు వైద్య నిపుణు డు, లిటిల్ చిల్డ్రన్ హాస్పిటల్ అధినేత డా. నరేష్ కుటుంబ సభ్యులు. డా. నరేష్ కుమార్తె చెలకలపెల్లి శిశిరా పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. మంథని మండలం శాస్త్రులపల్లి గ్రామానికి చెందిన స్వప్న–తిరుమలేష్ దంపతుల కుమారుడు చిన్నారి విరాట్ ఇటీవల లివర్ ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసు కున్న డా. నరేష్.. కుమార్తె పుట్టినరోజు వేడుకల కోసం ఖర్చు చేయాల్సిన రూ.25 వేల మొత్తాన్ని విరాట్ వైద్య చికిత్స కోసం అతని కుటుంబానికి అందజేశారు. పుట్టినరోజు వేడుకలు అంటే ఆర్భాటం కాదని, అవస రంలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన వేడుక అని డా. నరేష్ కుటుంబం చాటిచె ప్పింది. కార్యక్రమాన్ని పలువురు అభినం దిస్తూ.. వారి మానవతా దృక్పథం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. విరాట్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# అనారోగ్య బాధితుడికి సర్పంచ్ పరామర్శ

**ముత్తారం, అక్టోబర్ 04(వుదయం ప్రతినిధి):**

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో అనారో గ్యంతో బాధపడుతున్న మారుపాక సుధాకర్‌ను గ్రామ సర్పంచ్ పెగడ తిరుమల కుమార్ ఆదివారం పరామ ర్శించారు.బాధితుడి ఇంటికి వెళ్లిన సర్పంచ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలు సుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సుధాకర్ త్వరగా కోలుకో వాలని ఆకాంక్షించారు.మెరుగైన వైద్యం అవసరమైతే తన వంతు సహాయ సహ కారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఎలాంటి అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.సర్పంచ్ చూపిన ఆత్మీయతకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్

**మంథని, అక్టోబర్ 4: వుదయం**

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై మాజీ జెడ్పీటీసీ పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంథని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వోద్నాల శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ.. రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే పుట్ట మధు నిరాధార విమర్శలు చేస్తున్నా రని ఆరోపించారు. మంథని అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మంత్రి శ్రీధర్‌బాబు నిరంతరం కృషి చేస్తున్నా రని తెలిపారు. వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్ర తినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధర్మపురిలో జువ్వాడి రత్నాకర్ రావు జయంతి

**రత్నాకర్ రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

**ధర్మపురి,అక్టోబర్ 4 (వుదయం ప్రతినిధి):**

దివంగత మాజీ మంత్రి, ప్రజా నాయకులు జువ్వాడి రత్నాకర్ రావు 99వ జయంతి వేడుకల ను ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథి గా విచ్చేసి, రత్నాకర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జువ్వాడి రత్నా కర్ రావు ప్రజల కోసం నిరంత రం తపించిన గొప్ప నాయకు డని కొనియాడారు.రాజకీయా లకు అతీతంగా అందరినీ ఆదరించే తత్వం ఆయన సొంతమని, ఆయన చూపిన బాటలో నడవడం ద్వారానే నిజమైన నివాళి అర్పించిన ట్లవుతుందని పేర్కొన్నారు. .అనంతరం మున్సిపల్ చైర్మన్ శ్రీమతి వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ రత్నాకర్ రావు మంచిత నానికి మారుపేరుగా, కల్మషం లేని మంచి మనసుతో ప్రజలకు సేవలందిం చిన మహా నాయకుడని స్మరించుకు న్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయ కు లందరూ ఆయన చిత్రపటాని కి పూల మాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘ టించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనబట్ల దినేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురువులను పూజించండి ధర్మాన్ని కాపాడండి

- గురువులను ఆచార్యులను పూజించాలని ధర్మాన్ని కాపాడాలి
- శ్రీవిల్లిపుత్తూరు మానవాళ సన్నిధి ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ త్రిదండి శఠగోపముని రామానుజ జీయర్ స్వామి

**కోరుట్ల అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**



గురువులను పూజించండి ధర్మాన్ని కాపా డండని గురువులను ఆచార్యులను పూజించా లని ధర్మాన్ని కాపాడాలని శ్రీవిల్లిపుత్తూరు మానవాళి సన్నిధి ఉత్తరాదికారి శ్రీశ్రీశ్రీ త్రిదండి శతగోపముని రామానుజ జీయర్ స్వామి అన్నారు శ్రీమన్నారాయణ శఠగోప సిద్ధాంత పీఠం వారి ఆధ్వర్యంలో అనేక ప్రాచీన ఆలయాలను అల్వార్లను దర్శిస్తూ ఆచార్య యాత్ర చేస్తూ ఆదివారం కోరుట్ల పట్ట ణంలోని అతి ప్రాచీన వేణుగోపాల స్వామి దేవాలయం శ్రీవెంకటేశ్వర స్వామి దేవాల యాలను సందర్శించి భక్తులకు ఆచార్యుల విశిష్టతను గురువుల పట్ల ఎలా గౌరవించాలో వారి గొప్పతనాన్ని తెలిపి అందరూ చక్కటి ధర్మబద్ధమైనటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి మేలు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో వేణుగోపాల స్వామి ఆలయ ప్రధాన అర్చకులు సేనాపతి ఆచార్య ప్రవీణ్ కుమార్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచార్యులు వామనాచారి కృష్ణ చంద్ర కలకుంట్ల నర్సింహమూర్తి కలకుంట్ల రాధాకృష్ణ నితిన్ రాకేష్ విష్ణు వేణుగోపాల స్వామి భక్త బృంద సభ్యులు మహిళలు తదిత రులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్లకు ఆటల పోటీలు

**జగిత్యాల అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసో సియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల పక్షోత్సవాల సందర్భంగా సీనియర్ సిటిజన్లకు ఆటల పోటీలు నిర్వహించారు జిల్లా కేంద్రంలో ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో చదరంగం క్యారమ్స్ పోటీలను వివేకానంద స్టేడియంలో మహిళలకు కుర్చీ పరుగులు పురుషులకు ఫాస్ట్ వాకింగ్ చెంచా పరుగులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి హన్మంత్ రెడ్డి జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ పూసాల అశోక్ రావు ఎండి యాకూబ్ కరుణ విజయలక్ష్మి జలజ లక్ష్మి తది తరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమమే లక్ష్యం.. కాంగ్రెస్ బలోపేతమే ధ్యేయం

**జిల్లా మైనార్టీ సెక్రటరీగా సోహెల్‌ఖాన్ నియామకం**

**వేములవాడ,**

**అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి) :**



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెక్రటరీగా వేములవాడ పట్టణానికి చెందిన సోహెల్‌ఖాన్ ఆదివారం రోజున నియమితులయ్యారు. పార్టీ బలోపేతానికి గత కొన్నేళ్లుగా చేస్తున్న సేవలను గుర్తించి తనకు ఈ బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానానికి, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనస భ్యులు ఆది శ్రీనివాస్‌కు సోహెల్‌ఖాన్ హృద యపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తన నియామకానికి సహకరించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ షేక్ రియాజ్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మత్ ఉల్లా హుస్సేనీ, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల నియో జకవర్గ ఇన్‌చార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబె ట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీతోపాటు మైనార్టీ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని సోహెల్‌ఖాన్ పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రతి గడపకు ప్రభుత్వ పథకాల సమాచారం చేరేలా అవగాహన కల్పిస్తానన్నారు.మైనార్టీల సమస్య లను ఎప్పటికప్పుడు నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్ర మాన్ని విజయవంతం చేయడంతోపాటు ప్రజా సేవలో ముందుండి పనిచేస్తానని స్పష్టం చేశారు.మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని, పార్టీకి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులందరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాసేవలో చెరగని ముద్ర వేసిన నేత జువ్వాడి రత్నాకర్ రావు



- ఘనంగా ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి 99వ జయంతి వేడు కలు
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘనభట్ల దినేష్

**ధర్మపురి,అక్టోబర్ 4(వుదయం ప్రతినిధి):**

ప్రజాసేవలో చెరగని ముద్ర వేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ దేవాదాయ శాఖ మంత్రి దివంగత జువ్వాడి రత్నాకర్ రావు సేవలు మరువలేనివని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంఘ నభట్ల దినేష్ పేర్కొన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో ఆదివారం రత్నాకర్ రావు 99వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ఆయన తనయులు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు రత్నా కర్ రావు విగ్ర హానికి పూలమా లలు వేసి ఘన నివాళులర్పిం చారు.తన సిఫార్సుతో ఉద్యోగం పొందిన ఒక వ్యక్తి కృతజ్ఞతగా తనకు బంగారు ఉంగరం బహు కరించబోగా,రత్నాకర్ రావు దానిని సున్నితంగా తిరస్కరిం చి ధర్మపురి లక్ష్మీనర సింహ స్వా మి హుండీలో వేయాలనిసూచిం చిన ఆయన ఆదర్శనీయ గుణా న్ని దినేష్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.నీతి, నిజాయితీ, క్రమశిక్షణకు రత్నాకర్ రావు మా రు పేరని మాజీ జెడ్పిటిసి సొల్ల భీమయ్య తెలిపారు. ధర్మపురి, తిమ్మాపూర్ ప్రాంతాల అభివృ ద్ధితో పాటు ఆలయ సర్వతో ముఖాభి వృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయ మని మా జీ ఏఎంసి వైస్ చైర్మన్ నరసిం గం పేర్కొన్నారు.

తిమ్మాపూర్ సర్పంచ్ నుంచి సమితి ప్రెసి డెంట్,ఎమ్మెల్యే,మంత్రి స్థాయికి ఎదిగి రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు సంపాదిం చుకున్న గొప్ప నాయకుడని మాజీ పీఏసీఎస్ చైర్మన్ నల్మాస్ వైకుంఠం, మాజీ ఎంపీటీసి కాళ్ళ సత్యనారాయ ణ కొనియాడారు.తిమ్మా పూర్ లో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు జువ్వడి.రత్నాకర్ రావు కు నివాళు లర్పించారు. స్థంభం పల్లిలో వెంటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ పోడేటి. రవి నివా ళులర్పిం చారు.ఈ కార్యక్ర మంలో ప్రేమ్ చందర్ రావు, వినోద్ రావు, భుజంగరావు,పొ డేటి దేవయ్య, షబ్బీర్,రఫిక్,బొడ్ల శ్రీనివాస్, చరణ్, వివిధ గ్రామాల సర్పంచు లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**ఐక్య కూటమి రాష్ట్ర నాయకులు ఈదురు వెంకన్న**

**మంథని, అక్టోబర్ 4: వుదయం ప్రతినిధి**



ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు కండక్టర్లు, డ్రైవర్ల ఉద్యోగ భద్రతకు కట్టుబడి ఉన్నామని ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఐక్య కూటమి రాష్ట్ర నాయకుడు ఈదురు వెంకన్న తెలిపారు. ఆదివారం మంథని ఆర్టీసీ డిపోలో ఈ నెల 9న జరగనున్న యూనియన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్మికులపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించేందుకు కృషి చేస్తామని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతామని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే ఐక్య కూటమి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత కోసం ఐక్యంగా పోరాడే కూటమికి మద్దతు ఇవ్వాలని ఆయన కార్మికులను కోరారు. కార్యక్రమంలో ఐక్య కూటమి రాష్ట్ర నాయకులు ఎంపీ రెడ్డి, కేఎస్ రెడ్డి, నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకుడు పాల్, రీజినల్ నాయకులు ఏవీఆర్ రెడ్డి, కొమ్మ కొమురయ్య యాదవ్, మంథని డిపో నాయకులు కేకే రెడ్డి, గంధం రమేష్, ఐలయ్య, సదానందం, సదయ్య, జనార్దన్, శేఖర్, విజేందర్, మల్లయ్య, వెంకట స్వామి, పెద్దపల్లి రమేష్, శ్రీనివాస్, ఎడ్ల రమేష్, గోపి, కుమార్, తిరుపతి, నాగేందర్, మునీర్ తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకులు బేగం, సుమలత, మంజుల, రాజేశ్వరి, కోమల, పీపీ లత, స్వరూప, సౌజన్య తదితరులు పాల్గొన్నారు

# జాతి మరువలేని మహానేత రత్నాకర్ రావు

- **ప్రజాసేవకే ఆయన జీవితం అంకితం**
- **ప్రజల కోసం అనునిత్యం తపించే గొప్ప వ్యక్తి రత్నాకర్ రావు**

**కోరుట్ల అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**

తెలుగుజాతి జాతి మరువలేని మహానేత రత్నాకర్ రావు అని ప్రజాసేవకే ఆయన జీవితం అంకితం చేశారని ప్రజల కోసం అనునిత్యం తపించే గొప్ప వ్యక్తి రత్నాకర్ రావు అని కొనియాడారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 99 వ జయంతిని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద గల జువ్వాడి రత్నాకర్ రావు కాశ్య విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య తో కలిసి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ రత్నాకర్ రావు నిస్వార్థ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనమని పూర్వ బుగ్గారం నియోజకవర్గ అభివృద్ధిలో జువ్వాడి రత్నాకర్ రావు పాత్ర మరువలేనిదని ఎన్ని తరాలు మారినా వారి సేవలు చిరస్మరణీయ మన్నారు తన రాజకీయ ప్రస్తానాన్ని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రారంభించి పంచాయతీ సమితి ప్రెసిడెంట్ గా సేవలందిస్తూ స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు ఆ తర్వాత మెట్పల్లి శాసనసభ నియోజకవర్గం నుంచి 1989 1999 2004 ఎన్నికల్లో వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసుకున్నారు 2004లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రి వర్గంలో దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జువ్వాడి రత్నాకరావు రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రముఖ పుణ్యక్షేత్రాల సమగ్ర అభివృద్ధికి పూజారుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి విశేష కృషి చేశారన్నారు ఆయన దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ధూప దీప నైవేద్య పథకాన్ని ప్రవేశపెట్టి అర్చకుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు కోరుట్ల పట్టణంలో గతంలో ఎవ్వరూ చేయని అభివృద్ధి ఆయన చేశారని క్రమశిక్షణ నిబద్ధతకు మారు పేరు జువ్వాడి రత్నాకర్ రావు అన్నారు

కోరుట్ల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అంటే అది కేవలం జువ్వాడి రత్నాకర్ రావు కృషి వల్లనే జరిగిందని పట్టణ ఆటో శివారు నా వెటర్నరీ కాలేజ్ ఇటు చివరన పాలిటెక్నిక్ కళాశాల ను ఏర్పాటు చేసి కోరుట్ల పట్టణ రూపురేఖలను మార్చిన ఘనత స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావుకి దక్కుతోందన్నారు కోరుట్ల నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంత్రి రత్నాకర్ రావు చొరవతో పట్టణంలో సుమారు 4500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని గత ప్రభుత్వం కేవలం 80 ఇండ్లను మాత్రమే అది కూడా వారికి అనుకూలంగా ఉన్న కార్యకర్తలకే కేటాయించింది అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు కోరుట్ల నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు పత్రాలను ఇప్పటివరకు అందజేయడం జరిగిందని అలాగే అర్హులైన ప్రతి ఒక్కరి సొంతింటి కల సహకారం చేసే విధంగా ఇందిరమ్మ ప్రొసిడింగ్ పత్రాలు అందజేస్తామని తెలిపారు గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క నూతన రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు అనంతరం ఆయన స్మారకార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జువ్వాడి బ్రదర్స్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్యతో కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## రిటైర్డ్ ఉద్యోగి కుటుంబానికి పద్మశాలి ఉద్యోగ సంఘం పరామర్శ

**ముత్తారం అక్టోబర్ 04(వుందయం ప్రతినిధి):**



తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం తండ్రి, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి పరికి పండ్ల రాజలింగం (85) మృతి చెందడంతో సంఘం నాయకులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజలింగం వృద్ధాప్య సమస్యల కారణంగా ఆదివారం తెల్లవారుజామున ముత్తారంలోని స్వగృహంలో తుదిశ్వాస విడిచారు.రాజలింగం మరణవార్త తెలుసుకున్న తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు ఫోన్ ద్వారా జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశంను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో జిల్లా నాయకులు రాజలింగం పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజలింగం ప్రభుత్వ సేవల్లో నిబద్ధతతో పనిచేసి అందరి గౌరవాన్ని పొందారని కొనియాడారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి డా.దుబాసి విష్ణుమూర్తి, జిల్లా కోశాధికారి కొలిపాక నగేష్, జిల్లా ఉపాధ్యక్షుడు తాటికొండ వెంకటేశ్వర్లు,జిల్లా సహాయ కార్యదర్శి అనుమాండ్ల రాజశేఖర్,సభ్యులు బూర్ల రాజేందర్,ఇప్పనపల్లి మధుకర్,బుదరపు సంపత్,దొంతుల సురేష్,జిల్లా మినిస్ట్రియల్ స్టాఫ్ అధ్యక్షుడు రంగు రవి,సూపరింటెండెంట్ సురేష్,మాజీ ఎంపీవో గోవర్ధన్, పద్మశాలి నాయకులు గూట్ల రమేష్,చిలకాని సారయ్య, చిందం సదానందం,గడ్డం విద్యాసాగర్,నల్లాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాస్ట్ రీజియన్ చైర్మన్ లయన్ ఉషాకిరణ్ జన్మదినం

**వాటర్ ఫిల్టర్ వితరణ**



కోరుట్ల అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి) లయన్ పిఆర్సి అలిమిల్ల ఉషాకిరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటినవదుర్గ సంయుక్త ఆధ్వర్యంలో వెంకటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం ఆర్ఓ యూవీ వాటర్ ఫిల్టర్ ను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం ద్వారా వారి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు విద్యార్థుల ఆరోగ్యం విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు గుంటుక మహేష్ లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటినవదుర్గ అధ్యక్షురాలు గుంటుక వందన కార్యదర్శి బెజ్జంకి శ్రీనివాస్ రావు కోశాధికారి తిరుమల శ్రీవాణి లయన్ అలిమిల్ల రజని లయన్ గుంటుక ప్రసన్న రాణి లయన్ ఏలిశెట్టి భూంరెడ్డి లయన్ ఎలేటి లక్ష్మారెడ్డి లయన్ కల్లెం గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్లాస్‌పూర్‌లో బెల్ట్‌షాపులపై పోలీసుల మెరుపు దాడులు

**కాటన్ల కొద్దీ మద్యం స్వాధీనం..**
**నిర్వాహకులకు స్టేషన్‌కు రావాలని ఆదేశం**

**మంథని, అక్టోబర్ 4: వుదయం ప్రతినిధి**






మంథని మండలం ఎక్లాస్‌పూర్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులపై మంథని పోలీసులు ఆదివారం మెరుపు దాడులు నిర్వహించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం బెల్ట్‌షాపులు నిర్వహించరాదని ఏకగ్రీవంగా తీర్మానించినప్పటికీ మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయన్న ఫిర్యాదులతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఎక్లాస్‌పూర్ నుంచి శాస్త్రులపల్లికి వెళ్లే మార్గంలో, అలాగే ఎక్లాస్‌పూర్ శివారులోని నెల్లిపల్లి ప్రాంతంలో ఇళ్లలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో దాడులు నిర్వహించిన పోలీసులు కాటన్ల కొద్దీ వివిధ బ్రాండ్ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని మంథని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌కు వచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. నిబంధనల మేరకు వారిపై ఎక్సైజ్ చట్టం కింద కేసులు నమోదు చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. కాగా, గ్రామంలో బెల్‌షాపుల బెడద పెరిగిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన కూడళ్లు, ఇళ్లలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, దీంతో యువతపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆరోపిస్తున్నారు. గత నెలలో గ్రామపంచాయతీ పాలకవర్గం బెల్‌షాపులు నిర్వహించరాదని తీర్మానం చేసి నిర్వాహకులను హెచ్చరించినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదిలా ఉండగా, కొందరు అక్రమ మద్యం విక్రేతలు ఫోన్ ద్వారా ఆర్డర్లు తీసుకుని డోర్ డెలివరీ చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీనివల్ల రాత్రివేళల్లో గొడవలు, అల్లర్లు పెరుగుతున్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలపై నిరంతరం నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ పాలకవర్గం, ప్రజలు పోలీసు, ఎక్సైజ్ అధికారులను కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు మంథని క్రీడాకారులు




**ఎస్జీఎఫ్ఐ జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకాలు**

**మంథని, అక్టోబర్ 4: వుదయం ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని పొన్నం గార్డెన్స్‌లో ఈ నెల 3న నిర్వహించిన ఎస్జీఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్–19 కరాటే ఎంపిక పోటీల్లో మంథని జేకేఏ షోటోకాన్ కరాటే క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. జేకేఏ షోటోకాన్ కరాటే ఇన్‌స్ట్రక్టర్ కొండ్ర నాగరాజు శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మంథనికి చెందిన తోట హాసిని 40 కిలోల విభాగంలో, దుల్గచ్ దేవాన్ష్ 70 కిలోల విభాగంలో బంగారు పతకాలు సాధించారు. దీంతో వీరిద్దరూ నవంబర్ 5, 6, 7 తేదీల్లో ఖమ్మంలో జరగనున్న ఎస్జీఎఫ్ఐ అండర్–19 రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జేకేఏ సౌత్ జోన్ ఇన్‌చార్జి రాపోలు సుదర్శన్, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, తెలంగాణ పేటా ఉపాధ్యక్షుడు, ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు శ్రీనివాస్, జూనియర్ కోచ్ బొడ్డేళ్ల ఇంద్రాణి, పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్ అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## మనసున్న మహారాజు ఎన్ఆర్ఐ తోట సత్యం

**నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం**

**రామడుగు, అక్టోబర్04( వుదయం ప్రతినిధి)**



రామడుగు మండల కేంద్రంలోఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న 13 నిరుపేద కుటుంబాలకు NRI తోట సత్యం సహకారంతో స్వర్గీయ తోట బుచ్చమ్మ వెంకయ్య జ్ఞాపకార్థంతోప్రతినెల కిరాణా సామాగ్రిని అందజేస్తూ అండగా నిలుస్తున్నారు. అదనంగానేనున్నానుఅంటూకుటుంబాలకు మరింత భరోసా కల్పించేందుకు ఒక్కొక్కరికి దసరా కానుకగా ₹5,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు.ఈ ఆర్థిక సహాయాన్ని నాగిశేఖర్, సముద్రాల శ్రీనివాస్ ద్వారా అందజేశారు.ఆర్థిక సహాయం అందుకుంటున్న వారు బసర వేణి రజిత జిట్టవేణి మమత, జిట్టవేణి భాగ్య జిట్టవేణి భారతి, గంట రేవతిగంటె భారతమ్మ, బొజ్జే గంగమ్మ నూనె రజిత. మామిడి అంజయ్యగంటే హరితరాముడుగు అశోక్ Md జుల్లు బత్తినిమల్లేశం ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, నిరుపేదకుటుంబాలకుచేయూతనందిస్తున్నNRIతోటసత్యంకిహృదయ పూర్వక ధ న్యవాదాలు. తెలిపారు.

## ఖుతుబోద్దీన్ పాషా కు బాల్య స్నేహితుల సన్మానం



**మెట్ పల్లి అక్టోబర్ 04 (వుదయం విలేకరి)**

కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ను తన బాల్య స్నేహితులు సన్మానించారు ఆదివారం మెట్ పల్లి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ సన్మాన కార్యక్రమం నిర్వహించి ఖుతుబోద్దీన్ పాషా ను పూలమాలలతో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఖుతుబోద్దీన్ పాషా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పార్టీతో పాటు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు చిన్ననాటి స్నేహితుడు ఉన్నత పదవులు చేపట్టడం పట్ల సంబరాలు చేసుకున్నారు వారు ప్రత్యేకంగా బాల్య మిత్రునికి సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సయ్యద్ రిజ్వాన్ హుస్సేన్ అబ్దుల్ అలీమ్ పాషా షేక్ సాదక్ హుస్సేన్ మహమ్మద్ యూనుస్ షేక్ సాజిద్ పాషా మహమ్మద్ ముస్తాక్ షేక్ రఫీ ఉల్లా షేక్ హాజీ మహమ్మద్ లతీఫ్ మహమ్మద్ అసద్ మహమ్మద్ షఫీ మహమ్మద్ ఖుదూస్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టణంలో గంజాయి కలకలం

**పెద్దపల్లి, అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**




పెద్దపల్లి పట్టణంలో గంజాయి పట్టుబడటం కలకలం రేపింది. కొలనూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పెద్దపలి పట్టణంలో మరో వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి తీసుకెళ్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు చేపట్టి సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ.. గంజాయి విక్రయాలు, వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. పట్టణంలో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరించినా, ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా వినియోగం కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆరోగ్యంతో పాటు వ్యక్తిగత జీవితం, కుటుంబ పరిస్థితులు కూడా దెబ్బతినే అవకాశం ఉందని ఎస్సై నరేష్ హెచ్చరించారు. యువత ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాలకు బానిస కాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## బీఆర్ఎస్‌లో ఏం జరుగుతోంది? నిన్నటి రగడపై గంట రాములు ఫైర్

**పెద్దపల్లి, అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**



బీఆర్ఎస్‌లో ప్రశ్నించే బీసీ నాయకుల గొంతులను అణచివేసే ప్రయత్నం జరుగుతోందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ జెడ్పీటీసీ గంట రాములు ఆరోపించారు. సొంత పార్టీ సర్పంచులు, నాయకులు సమస్యలను ప్రశ్నిస్తే వారిపైనే దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ బీసీ సెల్ సమావేశంలో చోటుచేసుకున్న ఘర్షణ నేపథ్యంలో ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్కే గార్డెన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రంగంపల్లిలోని ఆర్ఆర్ గార్డెన్‌లో నిన్న నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి బీసీ సెల్ సమావేశానికి తమ వర్గానికి చెందిన బీసీ నాయకులకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించగా, దాసరి వర్గీయులు తమపై దాడికి పాల్పడ్డారని గంట రాములు ఆరోపించారు. సొంత పార్టీ నాయకులపైనే దాడులు చేయడం బాధాకరమన్నారు. ఈ ఘటనను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతామని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న బీసీ నాయకులు రాజకీయంగా ఎదగకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందని గంట రాములు ఆరోపించారు. బీసీ నాయకులకు సముచిత ప్రాధాన్యం ఇవ్వకుండా పక్కన పెడుతున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అనుకూలంగా పనిచేసిన వారిని, ఎన్నికల్లో ఏజెంట్లుగా వ్యవహరించిన వారిని పార్టీలోకి తీసుకొచ్చి ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులను మాత్రం విస్మరిస్తున్నారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల బీఆర్ఎస్ ప్రతిష్టకు నష్టం కలుగుతుందని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గంట రాములు పేర్కొన్నారు. పార్టీ సమావేశాలకు తమకు సమాచారం ఇవ్వకపోవడం, ఆహ్వానించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న నాయకులకు గౌరవం, సముచిత ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని గంట రాములు ఆరోపించారు. ఎస్సారెస్పీ నుంచి సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 40 టీఎంసీల నీటిమట్టం దాటితేనే నీరు ఇస్తామని ఎమ్మెల్యే చెప్పడం రైతులకు ఇబ్బందికరంగా మారుతుందన్నారు. వ్యవసాయానికి విద్యుత్ కోతలు, సాగునీటి కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పిటిసి గంట రాములు తెలిపారు.



## ఎమ్మెల్యే కు సన్మానం చేసిన దుకాణాదారులు

**పెద్దపల్లి, అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**

పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంప్లెక్స్‌లో దుకాణాలు నిర్వహిస్తున్న 26 మంది దుకాణదారులు పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావును శివపల్లిలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.తమ సొంత పేర్లపై దుకాణాల అగ్రిమెంట్లు చేయించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దుకాణదారులు మాట్లాడుతూ.. స్వయంగా దుకాణాలు నిర్వహిస్తున్న తమకు సొంత పేర్లపై అగ్రిమెంట్లు చేయించడం ద్వారా భరోసా కల్పించిన ఎమ్మెల్యే విజయరమణారావుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బూతగడ్డ సంపత్‌తో పాటు దుకాణదారులు అభిలాష్, ఫారుక్, విష్ణు, ఆంజనేయులు, సుభాన్, ఓదెలు, వికాస్, రాజు, శేఖర్, కుమార్, ఉమేష్, సురేష్, చంద్రమౌళి, రషీద్, తదితరులు పాల్గొన్నారు.



## యాదవ మహాసభ అధ్యక్షుడిగా కొయ్యడ సతీష్ యాదవ్

**పెద్దపల్లి,(కమాన్‌పూర్) అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**

అఖిల భారత యాదవ మహాసభ కమాన్‌పూర్ మండల అధ్యక్షుడిగా రొంపికుంట గ్రామానికి చెందిన కొయ్యడ సతీష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సందవేణి రాజేందర్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మండల ఉపాధ్యక్షులుగా అల్లి సురేష్ యాదవ్ (జూలపల్లి), మేకల శంకర్ యాదవ్(గొల్లపల్లి), ప్రధాన కార్యదర్శిగా మానుక స్వామి యాదవ్ (కమాన్‌పూర్), కార్యదర్శిగా చిగుర్ల భూమన్న యాదవ్ (గొల్లపల్లి), సంయుక్త కార్యదర్శిగా ఎంచర్ల శంకర్ యాదవ్ (గొల్లపల్లి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డబ్బేట శ్రీనివాస్ యాదవ్ (కమాన్‌పూర్), కోశాధికారిగా బాగారపు పర్వతాలు (నాగారం), సభ్యుడిగా పోగుల తిరుపతి యాదవ్‌ను నియమించినట్లు తెలిపారు. యాదవుల ఐక్యత, సంక్షేమం, హక్కుల సాధన కోసం నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని జిల్లా నాయకులు ఆకాంక్షించారు.



## జువ్వాడి రత్నాకర్ రావు జయంతి

**కోరుట్ల అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు వారి ఆత్మకు శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రత్నాకర్ రావు మంత్రిగా ఉన్నప్పుడు కోరుట్ల నియోజకవర్గంలో ఎనలేని సేవలు చేశారని రత్నాకర్ హయాంలో జోగన్ పల్లి గ్రామం కూడా అభివృద్ధి చెందిందని నాయకులు గుర్తు చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులు పాల్గొన్నారు.

## కోర్టు భవన స్థల పరిశీలన

- **భవిష్యత్తులో ఇబ్బందులు కలగకుండా చర్యలు**
- **తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

**మెట్పల్లి అక్టోబర్ 04 (వుదయం విలేకరి)**





మెట్ పల్లి పట్టణంలో నూతన కోర్టు భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదివారం పరిశీలించారు ప్రస్తుతం ఉన్న కోర్టు ప్రాంగణానికి ఆనుకుని నీటిపారుదల శాఖకు చెందిన సుమారు 38 గుంటల స్థలాన్ని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించేందుకు ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో ఆయన స్థలాన్ని సందర్శించారు ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి స్థల వివరాలు కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన భూమి తదితర అంశాలపై చర్చించారు భవిష్యత్‌లో కోర్టు భవన విస్తరణకు కూడా అవకాశం ఉండేలా ప్రస్తుత కోర్టు ప్రాంగణానికి ఆనుకుని ఉన్న స్థలాన్ని కేటాయించాలని కోరారు కోర్టు భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రస్తుతం మంజూరైన నీటిపారుదల శాఖ డివిజన్ కార్యాలయాన్ని ప్రత్యామ్నాయ అనువైన స్థలంలో నిర్మించేలా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని నర్సింగరావు తెలిపారు. కోర్టు భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమయ్యే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వివిధ గ్రామాల సర్పంచులు పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## టీవీ9 రిపోర్టర్ టీకే రమేష్ గారి దినకర్మలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి, అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**



సుల్తానాబాద్ పట్టణానికి చెందిన టీవీ9 రిపోర్టర్ టీకే రమేష్ గారి దినకర్మ కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా రమేష్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

## పెగ్గెర్లకు నూతన సబ్ స్టేషన్ మంజూరు

- **పెగ్గెర్లలో 3.08 కోట్ల రూపాయలతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అనుమతులు**
- **విద్యుత్ అంతరాయాలకు చెక్ పెట్టేందుకు చర్యలు**
- **పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా కొత్త సబ్ స్టేషన్**

**కోరుట్ల అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండలం పెగ్గెర్ల గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టి జి ఎన్ పి డి సి ఎల్) పరిపాలనా సాంకేతిక అనుమతులు మంజూరు చేసింది మొత్తం 3 కోట్ల 8 లక్షల 25 వేల రూపాయల అంచనా వ్యయంతో ఈ సబ్ స్టేషన్ ను నిర్మించేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి కథలాపూర్ మండలం పెగ్గెర్ల గ్రామంతో పాటు చుట్టూ పక్కల ప్రాంతాలలో విద్యుత్ వినియోగం రోజురోజుకూ పెరుగుతుండటంతో పాటు దీర్ఘకాలిక ఫీడర్ల కారణంగా వినియోగదారులు తరచూ విద్యుత్ అంతరాయాలను ఎదుర్కొంటున్నట్లు అధికారులు గుర్తించారు పెరుగుతున్న విద్యుత్ లోడ్ కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఏర్పడటంతో పెగ్గెర్లలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రతిపాదించారు.

సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది తరచూ ఎదురవుతున్న విద్యుత్ అంతరాయాలను తగ్గించడం తోపాటు పెరుగుతున్న గృహ వ్యవసాయ విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సరఫరా మెరుగుపడే అవకాశం ఉంది కాగా సబ్ స్టేషన్ మంజూరు కు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు కథలాపూర్ మండల ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



**విద్యార్థులకు ప్రభుత్వ విప్ విజయరమణ రావు పిలుపు**

**పెద్దపల్లి, అక్టోబర్ 04 (వుదయం ప్రతినిధి)**

విద్యార్థుల్లో దేహదారుఢ్యంతోపాటు మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్‌లో నిర్వహించిన 70వ ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి అండర్–11, అండర్–14 బాలురు, బాలికల కరాటే సెలక్షన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారి ప్రతిభను అభినందించారు. ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌తో పాటు కరాటే వంటి క్రీడల్లో పెద్దపల్లి ప్రాంత విద్యార్థులు, యువకులు ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రాచకొండ రామాలయంలో దసరా వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- ప్రత్యేక పూజలు చేసిన ఈఎల్వీ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్
- రాచకొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వైభవంగా శరన్నవరాత్రులు

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబరు 6 (వుదయం)**

చారిత్రక ప్రాధాన్యత కలిగిన రాచకొండ రామాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల కోలాహలం మొదలైంది. ఉత్సవాలకు సంబంధించిన అధికారిక వాల్ పోస్టర్‌ను ఈఎల్వీ (ELV) ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. అంతకుముందు ఆయన రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ.. దసరా నవరాత్రులను పురస్కరించుకుని రాచకొండ రామాలయం వద్ద ఈసారి ప్రత్యేకంగా దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు వెల్లడించారు. నవరాత్రి పూజల అనంతరం భక్తిశ్రద్ధలతో నిమజ్జన వేడుకలను కూడా ఇక్కడే నిర్వహించనున్నట్లు తెలిపారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చౌటుప్పల్, మర్రిగూడ సంస్థాన్ నారాయణపురం, నాంపల్లి, మునుగోడు తదితర ప్రాంతాల్లో దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.పురాతన ప్రాశస్త్యం కలిగిన రాచకొండ దేవాలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది, భక్తులను ఆకట్టుకునేలా ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే తమ ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఈఎల్వీ ఫౌండేషన్ సభ్యుడు అశోక్, అల్లాపురం సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి, రాచకొండ సర్పంచ్ జగన్, రాచకొండ రాజప్ప సమితి సభ్యులు బద్దుల కృష్ణ కుమార్, గూడూరు అంజిరెడ్డి, రిపోర్టర్ సింగం కృష్ణ, సంగిశెట్టి ధనుంజయ, బండమీద కిరణ్, శంకర్, శరత్, బాలకృష్ణ, ముత్యాలు, గంజి సునీల్, నాగరాజు రెడ్డిలతో పాటు ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )**

కాగజ్‌నగర్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అగ్రేసేన్ భవన్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్ రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. మంచిర్యాలకు చెందిన మెడిలైఫ్ ఎండీ ఫిజీషియన్ డా. చేతన్ చౌహాన్ ఆధ్వర్యంలోని వైద్య బృందం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు శిబిరం కొనసాగింది. ఈ శిబిరంలో కార్డియాలజీ డా. సురేంద్ర, పల్మనాలజీ డా. కుమారస్వామి కౌటం, యూరాలజీ డా. అభినయ్ కుమార్, ఆర్థోపెడిక్స్ డా. శ్రీధర్, గైనకాలజీ డా. ప్రసన్నకుమారి, జనరల్ సర్జరీ డా. చంద్రబోస్, రేడియాలజీ డా. ఎస్. శ్రీనివాస్, డెంటల్ డా. స్వప్నిక తదితర వైద్యులు సేవలందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, వ్యాపారస్తులు చిలువేరు సత్యనారాయణ, మర్చంట్ అసోసియేషన్ సభ్యులు కొసనగొట్టు వెంకటరమణ, మహేష్ లోయా, అరుణ్ అగర్వాల్, కొడిప్యాక రవీందర్, హరి సోని, హితేష్ అగర్వాల్, లెక్చరర్లు డీ. దేవేందర్, చిప్ప సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘానికి అండగా ఉంటా..

**నూతన అధ్యక్షుడికి కంది శ్రీనివాసరెడ్డి ఆత్మీయ సత్కారం**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 4:**

పద్మశాలి సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇటీవల జరిగిన ఆదిలాబాద్ పట్టణ పద్మశాలి సంఘ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జక్కుల సత్యనారాయణను ఆదివారం ఆయన అభినందించారు. దస్నాపూర్‌లోని జక్కుల సత్యనారాయణ నివాసానికి కంది శ్రీనివాసరెడ్డి వెళ్లారు. ఈ సందర్భంగా సత్యనారాయణ కుటుంబ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతన అధ్యక్షుడు జక్కుల సత్యనారాయణ, ఆయన సతీమణిని కంది శ్రీనివాసరెడ్డి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. పద్మశాలి సంఘం మరింత అభివృద్ధి చెందేందుకు నూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. సంఘం చేపట్టే కార్యక్రమాలకు తన సహకారం ఉంటుందని కంది శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్‌రావు, శాంతన్‌రావు, బండారి సతీష్, బోనగిరి సంటెన్న, తమ్మల చందు, విఠల్‌రెడ్డి, పద్మశాలి సంఘ నాయకులు మంచికట్ల ఆశమ్మ, అల్చెట్టి నాగన్న, కుర్ర రవీందర్, అనుముల ఉషన్న, కొక్కుల అడెల్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్పర్సన్ గా డా. కొత్తపల్లి అనిత

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో చైర్పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డా. కొత్తపల్లి అనిత, స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబెర్ గా డా. కొత్తపల్లి శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా పోతురాజుల లక్ష్మణ్, కోశాధికారిగా రతన్ గైన్, జిల్లా కమిటీ సభ్యులుగా డా. తిరుమలేష్, సునీల్ రెడ్డి, సుమిత్ర, హితేష్ అగర్వాల్, పూల రఘు, డా. ప్రవీణ్, పోతురాజుల మధు, కమలేష్ హాలధర్, రాజు, పోలోజు శ్రీనివాస్, పోతురాజుల రమేష్ లతో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆసిఫాబాద్ నందు ప్రమాణ స్వీకారం చేయించిన ఎన్నికల అధికారి మరియు జెడ్పి సీఈవో లక్ష్మీనారాయణ , సూపరింటెండెంట్ తోటాజీ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# బాధలో బాసటగా.. కంది శ్రీనివాసరెడ్డి

**పలువురు కుటుంబాలకు పరామర్శ.. ఆర్థిక సాయం**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 4:**

ఆప్తులను కోల్పోయి విషాదంలో ఉన్న కుటుంబాలకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలిచారు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాసరెడ్డి. ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లో పర్యటించిన ఆయన.. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన, ప్రమాదాల్లో మృతిచెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని సైతం కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి తనకు తోచిన విధంగా అండగా నిలిచారు. కంది శ్రీనివాసరెడ్డి వెంట ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్‌రావు, శాంతన్‌రావు, బండారి సతీష్, బోనగిరి సంటెన్న, తమ్మల చందు, విఠల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజల గొంతుకగా.. జన తెలంగాణ పార్టీ

**పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు ముమ్మరం**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 4:**

ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలిచేందుకు జన తెలంగాణ పార్టీ ఏర్పాటు దిశగా సన్నాహాలు ముమ్మరమయ్యాయి. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో లంక పాపిరెడ్డి, బాల్నే అజయ్, బండి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ప్రజా, కుల, ఉద్యోగ సంఘాలతో పాటు విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, మహిళా సంఘాల నాయకులు హాజరై నూతన పార్టీ ఏర్పాటుపై తమ సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా లంక పాపిరెడ్డి మాట్లాడుతూ.. స్థానిక, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నాలుగు జిల్లాల్లో సమావేశాలు నిర్వహించి అడహాక్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. పార్టీ నిర్మాణ ప్రక్రియ పూర్తయిన అనంతరం రిజిస్ట్రేషన్ చేస్తామని పేర్కొన్నారు. జిల్లా పర్యటనల్లో ప్రజలు, వివిధ సంఘాల నుంచి వచ్చే సూచనలు, సలహాలను స్వీకరిస్తామని తెలిపారు. రాష్ట్రస్థాయి సమావేశంలో పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.



**జిల్లా అడహాక్ కమిటీ ఏర్పాటు**

ఆదిలాబాద్ జిల్లా అడహాక్ కమిటీకి టేకం మోతీరామ్ అలియాస్ విజయ్, గద్దల శంకర్, గంగాధర్, దివాకర్, సాకారం, బడుగు రాజేశ్వర్, సుధాకర్, మారుతి, దేవురావు సత్యం, కోవా స్వరూప తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నరాల రమణయ్య, బొల్లారం బాబన్న, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజమల్లు, రంగన్న, కొడప సోనేరావు, ఏడేళ్ల, వీరన్న, సిడం రామకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థినిలకు అవగాహన

**లక్షెట్టిపేట, అక్టోబర్ 4 (వుదయం న్యూస్):**

సైబర్ నేరాలపై విద్యార్థులు అవ గాహన కలిగి ఉండాలని ఎస్ఐ గోపతి సురేష్ అన్నారు. ఆదివారం పట్టణం లోని స్థానిక బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు సైబర్ నేరాలు, మూఢనమ్మకాలపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ....సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ గేమ్స్, డిజిటల్ చెల్లింపుల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని బాధ్యతయుతంగ వినియోగించాలన్నారు. ఎటువంటి సమస్య ఎదురైన తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనవసర భయాలు, మూడనమ్మకాలపై సమయం వృథా చేయకుండా చదువుపై, లక్ష్యాలపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ రమా కల్యాణి, ఉపాధ్యాయులు రజిత, సాధిక, పల్లవి, అంజలి, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# రైతు బంధు తరహాలో 'కాషే బంధు' తెస్తాం: హరీష్‌రావు



**గజ్వేల్, అక్టోబర్ 4 (వుదయం ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు ఇచ్చినహామీలను నీరుగారుస్తోందని, తెలంగాణలోని తురక కాషా కార్మికుల సంక్షేమానికి రైతు బంధు తరహాలోనే 'కాషే బంధు' పథకాన్ని తీసుకురావాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం గజ్వేల్‌లో తెలంగాణ తురక కాషా సంక్షేమానికి ఉద్దేశించిన స్టోన్ కటింగ్ మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, గజ్వేల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, రాళ్లు కోసే తురక కాషా కార్మికులకు ప్రభుత్వం తగినంతగా అండగా నిలవాలని, వారికి ఉచిత విద్యుత్ సదుపాయాన్ని కల్పించాలని కోరారు. గతంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్ ఆధ్వర్యంలో వీరికి స్టోన్ కటింగ్ మిషన్లు అందించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ 'మైనారిటీ డిక్లరేషన్' పేరుతో అబద్ధపు హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడిచినా మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో ప్రారంభించిన మైనారిటీ గురుకులాల్లో కనీస మౌలిక వసతులను కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

**ప్రాజెక్టులపై కక్షసాధింపు చర్యలు:**

కాళేశ్వరం జలాలను తెలంగాణ భూములకు వినియోగించకుండా ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని హరీష్‌రావు ధ్వజమెత్తారు.



సీడబ్ల్యూఆర్ఎస్, ఎన్డీఎస్ఏ స్పష్టమైన సూచనలు ఇచ్చినప్పటికీ ప్రాజెక్టులో నీటిని ఎందుకు నింపడం లేదని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఊసరవెల్లిలా మాటలు మారుస్తూ ఇచ్చిన ఏ ఒక్క గ్యారెంటీని నెరవేర్చలేదని విమర్శించారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, 2003 చట్టం ప్రకారం 125 గజాల స్థలం ఇవ్వాల్సి ఉండగా కేసీఆర్ ప్రభుత్వం 250 గజాలు ఇచ్చి ఆదుకుందని తెలిపారు. కోర్టు ఆదేశాల ప్రకారం నిర్వాసితులకు అందాల్సిన పరిహారాన్ని తక్షణమే విడుదల చేయాలని, కేసీఆర్ నిర్మించిన మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు నీటిని తరలిస్తున్న ప్రభుత్వం, నిర్వాసితులకు న్యాయం చేయకుండా నీటిని ఎలా తీసుకెళ్తుందని ప్రశ్నించారు.

**పెండింగ్ కళ్యాణలక్ష్మి నిధులు విడుదల చేయాలి:**

రాష్ట్రంలో సుమారు రెండు లక్షల కళ్యాణలక్ష్మి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, నిధులు అందక ఆడపిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆరోపించారు. 'గజ్వేల్‌లో మార్పు వచ్చింది' అని చెబుతున్న కాంగ్రెస్ నేతలకు ఇప్పుడు పట్టణంలో కేవలం 'టులెట్' బోర్డులే కనిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. ప్రజలు రేవంత్‌రెడ్డి మోసాలను గ్రహించారని, కేసీఆర్ నాయకత్వాన్నే మళ్లీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. రాబోయే రెండేళ్ల తర్వాత కాంగ్రెస్‌ను బండను గుద్దినట్లు గుద్ది, బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకొద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే షబ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్, లీగల్ సెల్ ఇంచార్జి యామిని భాష, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన, వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మా బాయ్, ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాసరావు, దేవి రవీందర్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

